




RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక




నల్లగొండ | epaper.news war.com | శుక్రవారం 28 ఆగస్టు 2026 | సంపుటి :16 సంచిక :138 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



### గాలిస్తాం.. అనుమతించండి..
## చైనా అధికారులను అభ్యర్థించిన సద్గురు

నేపాల్–టిబెట్ సరిహద్దు ప్రాంతంలో సంభవించిన భారీ ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. టిబెట్‌లోని గ్యిరాంగ్ ప్రాంతంలో సంభవించిన వరదల్లో గల్లంతైన కైలాష్ మానస సరోవర్ యాత్రికుల ఆచూకీ కోసం ఆధ్యాత్మిక గురువు, ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. గ్యిరాంగ్‌కు వెళ్లి గాలింపు చర్యల్లో సహకరించేందుకు అనుమతించాలని చైనా అధికారులను ప్రత్యేక అనుమతి కోరారు.

2



### భారత్ సరిహద్దుల్లో చైనా
## వాటర్ బాంబ్.. శాస్త్రవేత్తల హెచ్చరిక..

నేపాల్‌లో తాజాగా సంభవించిన జలప్రళయం టిబెట్, నేపాల్ సరిహద్దు గ్రామాలు, పట్టణాలను ముంచెత్తింది. ఈ ప్రకృతి వైపరీత్యంలో 150 మందికి పైగానే మరణించారు. 1000 మందికి పైగా గల్లంతయ్యారు. సరిగ్గా ఈ సమయంలో భారత్ సరిహద్దుల్లో చైనా నిర్మిస్తున్న మైడాగ్ డ్యామ్‌పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు భూగర్భ శాస్త్రవేత్తలు దీన్ని డ్యామ్ అని కాకుండా 'వాటర్ బాంబ్' అని పిలుస్తున్నారు. యార్లుంగ్ సాంగ్పో (భారత్‌లో బ్రహ్మపుత్ర) నదిపై చైనా 60,000 మెగావాట్ల సామర్థ్యంతో చైనా డ్యామ్ నిర్మిస్తోంది.

2




2

### అమెరికా వీసా
## అపాయింట్‌మెంట్లకు బ్రేక్.. భారతీయులపై ప్రభావమెంత?

అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగం చేయాలని లేదా అక్కడే కెరీర్ కొనసాగించాలని భావిస్తున్న భారతీయులకు మరోసారి అనిశ్చితి ఎదురైంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను నిలిపివేసి రీషెడ్యూల్ చేయనున్నట్టు అమెరికా తాజాగా ప్రకటించింది. అమెరికా కాన్సులర్ అధికారులకు కొత్త శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. వీసా దరఖాస్తుదారులను మరింత క్షుణ్ణంగా పరిశీలించడం, ముఖ్యంగా వారు అమెరికా ప్రభుత్వ ప్రజా సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉందా అనే అంశాన్ని అంచనా వేయడంపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్టు నివేదికలు చెబుతున్నాయి.



# ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్..

- ఆటలు యువశక్తిని వెలికితీస్తాయి
- యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరం
- ఒలింపిక్స్‌లో భారత్ తగిన ప్రాతినిధ్యం వహించట్లేదు
- దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదు
- యువ అథ్లెట్లతో ప్రధాని వర్చువల్ ఇంటరాక్షన్

2లో

దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు(గురువారం)నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్(డైలాగ్) కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. ఒలింపిక్స్‌లో భారత్ తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు.




### ఏఐసీసీ పరిధిలో
## కొండా సురేఖ ఎపిసోడ్...



మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.

2



2

### వరదల ప్రభావం
## లేదు.. క్షేమంగా ఉన్నాం: సతీష్ రెడ్డి

భారీ వరదలతో నేపాల్ పరిసర ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఈ వరదల వల్ల వంద మందికిపైగా మరణించారు.

### వైద్యం పేరుతో మోసం.. నకిలీ
## వైద్యుల ఉచ్చులో పడొద్దు: సీపీ సజ్జనార్



2

వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నగరంలో ఇప్పటివరకూ 12 మంది నకిలీ వైద్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. కనీస వైద్య పరిజ్ఞానం, విద్యార్హతలు లేకుండానే వైద్యులుగా చలామణి అవుతూ రోగులకు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, డయాబెటిస్ మందులను విచక్షణారహితంగా ఇస్తున్నారని పేర్కొన్నారు. ఉందని హెచ్చరించారు.

### హరీశ్ రావు అరెస్ట్.. కాలినడకన
## పీఎస్‌కు మాజీ మంత్రి

2



జిల్లాలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఎన్జీవోలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ వాహనం ఎక్కేందుకు మాజీ మంత్రి నిరాకరించారు. కాలినడకనే పోలీస్‌స్టేషన్ వెళ్లారు. కలెక్టరేట్ నుంచి సమీపంలోని పోలీస్ స్టేషన్ వరకూ హరీశ్ రావు కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి అరెస్ట్‌కు నిరసనగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు.

## నేపాల్ టూరిజం బోర్డు కీలక ప్రకటన.. గల్లంతైన వారిలో 178 మంది భారతీయులు..



2

# ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్..

## ఆటలు యువశక్తిని వెలికితీస్తాయి

### యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరం

### ఒలింపిక్స్‌లో భారత్ తగిన ప్రాతినిధ్యం వహించట్లేదు

### దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదు

### యువ అథ్లెట్లతో ప్రధాని వర్చువల్ ఇంటరాక్షన్

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి






దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు(గురువారం)నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్(డైలాగ్) కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాసక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. ఒలింపిక్స్‌లో భారత్ తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహిం చాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అథ్లెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు.

#### ఖేలో ఇండియా గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ

డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

## గాలిస్తాం.. అనుమతించండి.. చైనా అధికారులను అభ్యర్థించిన సద్గురు

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

నేపాల్–టిబెట్ సరిహద్దు ప్రాంతంలో సంభవించిన భారీ ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. టిబెట్‌లోని గ్యిరాంగ్ ప్రాంతంలో సంభవించిన వరదల్లో గల్లంతైన కైలాష్ మానస సరోవర్ యాత్రికుల ఆచూకీ కోసం ఆధ్యాత్మిక గురువు, ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. గ్యిరాంగ్‌కు వెళ్లి గాలింపు చర్యల్లో సహకరించేందుకు అనుమతించాలని చైనా అధికారులను ప్రత్యేక అనుమతి కోరారు. తమ బృందానికి చెందిన 80 మంది ఆచూకీ తెలియడం లేదని సద్గురు జగ్గీ వాసుదేవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో 77 మంది యాత్రికులు గ్యిరాంగ్‌లోని ఇమ్మిగ్రేషన్ కేంద్రంలో ఉన్న సమయంలో అకస్మాత్తుగా వరదలు రావడంతో వారితో సంబంధాలు తెగిపోయాయన్నారు. ప్రస్తుతం తాను సాగా ప్రాంతంలో ఉన్నానని, వరద ప్రభావిత గ్యిరాంగ్‌కు వెళ్లేందుకు అనుమతి లభిస్తే గల్లంతైన వారి కోసం గాలింపులో సహకరిస్తామని సద్గురు తెలిపారు. రెస్క్యూ సిబ్బంది చేస్తున్న సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం కలిగించబోమని సద్గురు స్పష్టం చేశారు. తమవారి కుటుంబాలకు ఏదైనా సమాచారం అందించేందుకు, గాలింపు చర్యల్లో తమ వంతు సహాయం చేసేందుకు అనుమతించాలని చైనా అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఇషా ఫౌండేషన్ తెలిపిన వివరాల ప్రకారం, మొత్తం 21 బృందాలు కైలాష్ యాత్రలో పాల్గొన్నాయి. వారిలో 495 మంది సురక్షితంగా తిరిగి వచ్చారు. 743 మంది టిబెట్‌లో, 148 మంది నేపాల్‌లో ఉండిపోయారు. వారిలో 77 మంది గ్యిరాంగ్ ఇమ్మిగ్రేషన్ కేంద్రంలో ఉండగా భారీ వరదలు ముంచెత్తాయి. దీంతో వారి గురించి సమాచారం లేకుండా పోయింది.

## భారత్ సరిహద్దుల్లో చైనా వాటర్ బాంబ్.. శాస్త్రవేత్తల హెచ్చరిక..

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

నేపాల్‌లో తాజాగా సంభవించిన జలప్రళయం టిబెట్, నేపాల్ సరిహద్దు గ్రామాలు, పట్టణాలను ముంచెత్తింది. ఈ ప్రకృతి వైపరీత్యంలో 150 మందికి పైగానే మరణించారు. 1000 మందికి పైగా గల్లంతయ్యారు. సరిగ్గా ఈ సమయంలో భారత్ సరిహద్దుల్లో చైనా నిర్మిస్తున్న మైడాగ్ డ్యామ్‌పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు భూగర్భ శాస్త్రవేత్తలు దీన్ని డ్యామ్ అని కాకుండా 'వాటర్ బాంబ్' అని పిలుస్తున్నారు. యార్లుంగ్ సాంగ్పో (భారత్‌లో బ్రహ్మపుత్ర) నదిపై చైనా 60,000 మెగావాట్ల సామర్థ్యంతో చైనా డ్యామ్ నిర్మిస్తోంది.చైనా ఆధీనంలోని టిబెట్ అటానమస్ రీజియన్‌లోని ఈ ఆనకట్ట నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ రీజియన్ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తాయి. ఒకవేళ డ్యామ్ నిర్మించాక భూకంపం ఏర్పడితే భారత్, బంగ్లాదేశ్‌లపై తీవ్ర ప్రభావం పడుతుంది. భూకంపాల కారణంగా భారీ వరదలు ఏర్పడతాయి. అందుకే మైడాగ్ డ్యామ్ భారత్‌కు వాటర్ బాంబ్‌లాగా మారనుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ ఆనకట్ట వల్ల ఈశాన్య రాష్ట్రాలకు ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. చైనా భూగర్భ శాస్త్రవేత్తలదీ అదే మాట..మైడాగ్ డ్యామ్ విషయంలో భారతీయులు మాత్రమే ఆందోళన చెందడం లేదు. చైనా భూగర్భ శాస్త్రవేత్తలూ ఈ ఆనకట్టపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది నిర్మిస్తున్న ప్రాంతంలో టెక్టోనిక్ ఫ్రాక్చర్ ( భూమి శిలా పొరలో పగులు ఏర్పడటం) ఉన్నట్టు వారు గుర్తించారు. అందుకే ఈ డ్యామ్ భద్రత అంశంలో ఆందోళన చెందుతున్నారు.

#### భారత్‌కు నిజంగానే ముప్పు ఉందా..?

మైడాగ్ నిర్మాణంపై భారత్ ఆందోళనలను వ్యక్తం చేస్తోంది. దీని నిర్మాణం పూర్తయితే బ్రహ్మపుత్ర జలాలు చైనా ఆధీనంలోకి వెళ్లిపోతాయి. చైనా జలాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచి ఒకేసారి విడుదల చేస్తే ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వరదలు ఏర్పడతాయి. మరోవైపు సమ్మర్ లాంటి సీజన్లలో చైనా అసలు జలాలనే విడుదల చేయకపోతే నీటి ఎద్దడి నెలకొంటుంది. అయితే ఈ ముప్పు నుంచి తప్పించుకోవడానికి భారత్ కూడా ఓ మెగా ప్రాజెక్టును నిర్మించ తలపెట్టిందని సమాచారం.చైనా జలవిద్యుత్ ఉత్పత్తి కోసం 167 బిలియన్ డాలర్ల (దాదాపు 16 లక్షల కోట్ల) వ్యయంతో ఈ మైడాగ్ డ్యామ్‌ను నిర్మిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద డ్యామ్ త్రీ గోర్జెస్ ( అది కూడా చైనాలోనే ఉంది) కన్నా ఇది మూడు రెట్లు పెద్దది. 2033 నాటికి ఈ డ్యామ్ పూర్తి చేయాలని చైనా భావిస్తోంది.

## అమెరికా వీసా అపాయింట్‌మెంట్లకు బ్రేక్.. భారతీయులపై ప్రభావమెంత?

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

అమెరికాలో చదువుకోవాలని, ఉద్యోగం చేయాలని లేదా అక్కడే కెరీర్ కొనసాగించాలని భావిస్తున్న భారతీయులకు మరోసారి అనిశ్చితి ఎదురైంది. ప్రపంచవ్యాప్తంగా వీసా అపాయింట్‌మెంట్లను నిలిపివేసి రీషెడ్యూల్ చేయనున్నట్టు అమెరికా తాజాగా ప్రకటించింది. అమెరికా కాన్సులర్ అధికారులకు కొత్త శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి.వీసా దరఖాస్తుదారులను మరింత క్షుణ్ణంగా పరిశీలించడం, ముఖ్యంగా వారు అమెరికా ప్రభుత్వ ప్రజా సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉందా అనే అంశాన్ని అంచనా వేయడంపై అధికారులకు శిక్షణ ఇస్తున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. ఈ శిక్షణ కోసం కొన్ని వీసా అపాయింట్‌మెంట్లను మార్చుతున్నారు. ఇప్పటికే ఇంటర్వ్యూ తేదీలు పొందిన కొంతమంది దరఖాస్తుదారులకు కూడా అపాయింట్‌మెంట్లు రద్దు చేసి, కొత్త తేదీని తర్వాత తెలియజేస్తామని సమాచారం అందించారు.ఇటీవలి కాలంలో అమెరికాలో హెచ్–1బీ ఆమోదాల్లో భారతీయుల వాటా 70 శాతానికి పైగా ఉంది. ప్రస్తుతం అమెరికా యూనివర్సిటీలలో 3,30,000 మందికి పైగా భారతీయ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందువల్ల వీసా ఇంటర్వ్యూ తేదీలో ఆలస్యం విద్యార్థుల యూనివర్సిటీ జాయినింగ్ తేదీలను, ఉద్యోగుల జాబ్ ఆఫర్లు, రీలొకేషన్ ప్లాన్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే ఎఫ్–1 స్టూడెంట్ వీసాలు లేదా హెచ్–1బీ వర్క్ వీసాల జారీని పూర్తిగా నిలిపివేయలేదు. అపాయింట్‌మెంట్ షెడ్యూలింగ్‌లో అంతరాయం మాత్రమే ఏర్పడుతోంది. అమెరికా ఇప్పటికీ భారతీయ విద్యార్థులు, టెక్నాలజీ నిపుణులకు ముఖ్యమైన గమ్యస్థానంగానే ఉంది. అయితే వీసా స్క్రీనింగ్, హెచ్–1బీ ఖర్చులు, ఎంపిక విధానం, ఎఫ్–1 నిబంధనలు, అపాయింట్‌మెంట్ టైమ్‌లైన్లలో మార్పులు రావడంతో అమెరికా వెళ్లే ప్రణాళిక గతంలో కంటే మరింత జాగ్రత్తగా చేయాల్సిన అవసరం ఏర్పడింది.




## ఏఐసీసీ పరిధిలో కొండా సురేఖ ఎపిసోడ్...

### ఏ నిర్ణయమైన స్వాగతిస్తాం: మహేశ్ గౌడ్

నిజామాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

: మంత్రి కొండా సురేఖ అంశం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేయడం.. దీనిపై సురేఖకు క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇవ్వగా.. కుమార్తె కామెంట్స్‌కు తనను బాధ్యురాలిని చేయొద్దంటూ మంత్రి వివరణ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కొండా సురేఖ ఎపిసోడ్ ఏఐసీసీ పరిధిలో ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ నివేదికను ఏఐసీసీకి పంపించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిపైనా కోపాలు, కక్షలు ఉండవని.. కొండా మురళి తనతో ఎలాంటి సంప్రదింపులు జరుపలేదని మహేశ్ స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. స్వాగతిస్తామని చెప్పారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినంత ప్రాధాన్యం ఏ పార్టీ ఇవ్వలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలో రాజీ ఉండదని తేల్చిచెప్పారు. తెలంగాణకు ఏ రకంగానూ అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. తనక నోటీసు అందిందని.. వివరాలు సమర్పిస్తానని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## వరదల ప్రభావం లేదు.. క్షేమంగా ఉన్నాం: సతీష్ రెడ్డి

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

భారీ వరదలతో నేపాల్ పరిసర ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఈ వరదల వల్ల వంద మందికిపైగా మరణించారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇక వందలాది మంది గల్లంతయ్యారు. వారిలో విదేశీయులు కూడా ఉన్నారు. ఆ జాబితాలో భారతీయులు కూడా ఉన్నట్లు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. దీంతో భారత్‌లోని వారి కుటుంబ సభ్యులు తీవ్ర కలత చెందుతున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇప్పటికే రంగంలోకి దిగి వారి ఆచూకీ కోసం చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో టిబెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి స్పందించారు. ఆయన బుధవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. తాము వరదల్లో చిక్కుకోలేదన్నారు. తాము ఉన్న ప్రాంతంలో వరదల ప్రభావం లేదని తెలిపారు. తామంతా క్షేమంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్ చేరుకుంటామని సతీష్ రెడ్డి చెప్పారు.

## వైద్యం పేరుతో మోసం.. నకిలీ వైద్యుల ఉచ్చులో పడొద్దు: సీపీ సజ్జనార్

హైదరాబాద్,

వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ వైద్యులపై హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నగరంలో ఇప్పటివరకూ 12 మంది నకిలీ వైద్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. కనీస వైద్య పరిజ్ఞానం, విద్యార్హతలు లేకుండానే వైద్యులుగా చలామణి అవుతూ రోగులకు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు, బీపీ, డయాబెటిస్ మందులను విచక్షణారహితంగా ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇష్టారీతిన ఇంజెక్షన్లు, సెలైన్లు ఎక్కించడం ద్వారా రోగుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని, సరైన వైద్యం అందకపోతే ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నకిలీ వైద్యుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు. క్లినిక్ లేదా ఆసుపత్రి రిసెప్షన్ వద్ద ఐవీసూ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఉందో లేదో పరిశీలించాలని, వైద్యుల బోర్డుపై పేరు, విద్యార్హతలతో పాటు ఖావీజ రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వైద్యుడి అర్హతలపై అనుమానం ఉంటే శీఅశ్రీఅఅవ్ంఎష.అఅలోని డాక్టర్ సెర్చ్ ద్వారా వివరాలు పరిశీలించాలని సూచించారు. ఖావీజ రికార్డుల్లో వివరాలు కనిపించకపోతే వైద్యుడి అర్హతపై అనుమానించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. చికిత్సపై సందేహం ఉంటే అర్హత కలిగిన మరో వైద్యుడి వద్ద సెకండ్ ఒపీనియన్ తీసుకోవాలని, నకిలీ వైద్యుల సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సీపీ కోరారు. నకిలీ వైద్యులపై నిఘా, కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## హరీశ్ రావు అరెస్ట్.. కాలినడకన పీఎస్‌కు మాజీ మంత్రి

హనుమకొండ,

: జిల్లాలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఎన్జీవోలు చేపట్టిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ వాహనం ఎక్కేందుకు మాజీ మంత్రి నిరాకరించారు. కాలినడకనే పోలీస్‌స్టేషన్ వెళ్లారు. కలెక్టరేట్ నుంచి సమీపంలోని పోలీస్ స్టేషన్ వరకూ హరీశ్ రావు కాలినడకన వెళ్లారు. మాజీ మంత్రి



అరెస్ట్‌కు నిరసనగా సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించారు. మాజీ మంత్రిని వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద టెన్షన్ వాతావరణం నెలకొంది.

#### ఉద్యోగులతో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదు: హరీశ్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలంటే 15 శాతం కమిషన్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మెరుగైనప్రా=జ ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి భట్టిని కలవాలంటే సెల్‌ఫోన్ కూడా అనుమతి ఇవ్వడం లేదన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసింది ఆరోపించారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు రోడ్డెక్కుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఉద్యోగ సంఘాల నాయకులను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని, ఉద్యోగులతో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదని హెచ్చరించారు.టీఎన్జీవో యూనియన్ రాష్ట్ర నాయకులు ఎవరైనా మాట్లాడితే విజిలెన్స్, ఏసీబీ కేసులు పెట్టి ఉద్యోగ సంఘాలను రేవంత్ సర్కార్ బ్లాక్ మెయిల్ చేస్తోందని హరీశ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయని.. అందుకే ఉద్యోగులతో పెట్టుకుంటున్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ తరఫున గళం వినిపిస్తామని చెప్పారు. ఉద్యోగుల గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హరీశ్ రావు పేర్కొన్నారు.

## నేపాల్ టూరిజం బోర్డు కీలక ప్రకటన.. గల్లంతైన వారిలో 178 మంది భారతీయులు..

ఇంటర్‌నెట్ డెస్క్:

నేపాల్ భోటేకోశీ నది మెరుపు వరదలపై ఆ దేశ టూరిజం బోర్డు గురువారం కీలక ప్రకటన విడుదల చేసింది. రసువా, నువాకోట్, ధాదింగ్, గోర్ఖా ప్రాంతాల్లో భోటేకోశీ, త్రిశూలి నదుల వరదల ప్రభావం పడిందని ఆ ప్రకటనలో పేర్కొంది. మొత్తం 644 మంది పర్యాటకులు/ప్రయాణికులు గల్లంతైనట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపింది. గల్లంతైన వారిలో 127 మంది నేపాల్ పౌరులు, 517 మంది విదేశీయులు ఉన్నారని వెల్లడించింది. గల్లంతైన విదేశీయుల్లో 178 మంది భారతీయులు, ఆస్ట్రేలియాకు చెందిన వారు 35 మంది, ఉక్రెయిన్ 53, అమెరికా 65, మలేషియా 51, కెనడా 25, యూకేకు చెందిన వారు 33 మంది ఉన్నారని పేర్కొంది.ట్రెక్కింగ్/ట్రావెల్ కంపెనీల నుంచి వచ్చిన వారి వివరాలను స్థానిక అధికారులు, భద్రతా సంస్థలు, గైడ్లతో కలిసి ధ్రువీకరిస్తున్నామని తెలిపింది. ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న, గాయపడిన వారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించే పనులు కొనసాగుతున్నాయని వెల్లడించింది. భోటేకోశీ, త్రిశూలి నదుల వెంట ఉన్న నాలుగు జిల్లాల్లో నదీ తీర ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు నేపాల్ టూరిజం బోర్డు తెలిపింది. అత్యవసర సహాయం కోసం టోల్‌ఫ్రీ 1234, హెల్ప్‌లైన్ 1144, టూరిస్ట్ పోలీస్ 9851289445 నంబర్లను ప్రకటించింది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# 'వాణిజ్యం'లో అగ్రరాజ్యం ఏకపక్ష ధోరణి

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వైఖరికి విసిగి వేసారి వాణిజ్య చర్చల నుంచి కెనడా చివరి నిమిషంలో వైదొలగడంతో ఇరుదేశాల మధ్య మొదలైన వాణిజ్య యుద్ధం క్రమంగా ముదురుపాకాన పడుతోంది. తమ దేశానికి కెనడా నుంచి దిగుమతి అయ్యే 20వేల కోట్ల రూపాయల విలువైన వస్తువులపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ తాజాగా ప్రకటించడంతో కెనడా డాలర్ విలువ అకస్మాత్తుగా పతనమైంది. దీంతో డాలర్‌కు డాలర్‌తో జవాబిచ్చేందుకు కెనడా కూడా సిద్ధమవుతోంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై సెప్టెంబర్ 8 నుంచి తాము కూడా ప్రతీకార సుంకాలు విధించనున్నట్లు కెనడా ప్రధాని ఇప్పటికే ప్రకటించారు. రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టాక ట్రంప్ కెనడాతో కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఆ దేశాన్ని తమ 51వ రాష్ట్రంగా చేసుకోవాలనేది ఆయన చిరకాల వాంఛ. ఆ విషయాన్ని ఆయన పలు సందర్భాల్లో బయటపెట్టారు కూడా. ఇక సుంకాల సంగతి సరేసరి. కెనడా తమ పొరుగు దేశమన్న ఇంగితం లేకుండా, తమ అతి పెద్ద వాణిజ్య భాగస్వామి అనే స్పృహ లేకుండా భారీ సుంకాల విధింపునకు సిద్ధమైన ట్రంప్ వైఖరి కెనడా దేశీయులకు కంటగింపుగా మారింది. అమెరికాకు వ్యతిరేకంగా వారంతా సంఘటితమై స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలంటూ ఉద్యమిస్తున్నారు.**

దాదాపు ఏడాదిన్నర క్రితం కెనడా ప్రధానిగా ఎన్నికైన మెక్ కార్నీ సైతం ప్రజాభీష్టానికి అనుగుణంగా అమెరికా పట్ల కఠిన వైఖరిని కనబరుస్తున్నారు. ఉభయ దేశాల మధ్య ఏళ్ల తరబడి కొనసాగుతున్న పటిష్టమైన వాణిజ్య బంధాన్ని తెంచుకోవడం వల్ల తమకే నష్టమనే విషయం తెలిసినా, తమ ప్రతినిధి బృందాన్ని మధ్యలోనే చర్చలు విరమించుకుని వెనక్కు రావలసిందిగా ఆయన ఆదేశించడాన్ని బట్టి కెనడా సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలన్న స్థిర నిర్ణయం ఆయనలో కనిపిస్తోంది. అమెరికా– కెనడా మధ్య ఏటా 900 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతున్న నేపథ్యంలో ఈ సుంకాల యుద్ధం ఇరుదేశాలకూ నష్టదాయకమే. ఆటోమొబైల్ నుంచి వ్యవసాయం వరకు, ఇంధనం నుంచి పారిశ్రామిక ఉత్పత్తుల వరకు రెండు దేశాల మధ్య సరఫరా గొలుసులు ఎంతో పటిష్టంగా ఉన్నాయి. తాజా పరిణామాల కారణంగా ఇవి తెగిపోతే ఉత్పత్తిదారులే కాదు, వినియోగదారులు కూడా నష్టపోతారు. సుంకాలతో ప్రపంచ దేశాలను



లొంగదీసుకోవాలన్న ట్రంప్ వైఖరి పట్ల అమెరికన్లు సైతం సంతోషంగా లేరు. పైపెచ్చు, ట్రంప్ విధిస్తున్న భారీ సుంకాలను అక్కడి న్యాయస్థానాలు పలు సందర్భాల్లో తప్పుపట్టాయి. ూశ్రీంశీ =ఝుం – ప్రజాస్వామ్య స్వర ఝురికి తెరలేస్తోంది! ఇతర దేశాలనుంచి వసూలు చేసిన సుంకాలను వెనక్కు ఇవ్వమని ఆదేశించాయి. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం అధ్యక్షుడికి విస్తృతంగా సుంకాలు విధించే అధికారాన్ని కట్టబెట్టదంటూ అమెరికా సర్వోన్నత న్యాయస్థానం కుండబద్దలు కొట్టినట్లు చెప్పినా, ట్రంప్ వైఖరిలో మార్పు రాకపోవడమే విచిత్రం. ఒక చట్టం కాదంటే మరొక చట్టాన్ని ఆసరా చేసుకుని సుంకాల వడ్డింపునకే ఆయన మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల ప్రపంచ దేశాలతో అమెరికా సంబంధాలు బలహీనపడుతున్నాయి. మిత్రదేశాలపై కూడా సుంకాల కొరడా ఝుళిపించడం వల్ల అమెరికా విశ్వసనీయత దెబ్బతింటోంది. టంప్ విధానాల వల్ల ఇతర దేశాలే కాదు, అమెరికా సైతం నష్టపోతోందన్న సంగతి విస్మరించరానిది. అగ్రరాజ్యంతో భారత్ వాణిజ్య చర్చలు తుది దశకు చేరుకున్న నేపథ్యంలో కెనడాతో ఆ దేశం వ్యవహరించిన తీరు మనకు ఒక హెచ్చరిక కావాలి. చర్చలు చివరి దశలో ఉండగా కొత్త షరతులు విధించారని, వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే తమ సామర్థ్యాన్ని కట్టడి చేసేందుకు ప్రయత్నించారని సాక్షాత్తూ కెనడా ప్రధాని అమెరికాపై చేసిన ఆరోపణలను తేలిగ్గా కొట్టిపారేయలేం.అదే సమయంలో తమతో వాణిజ్యం నెరిపే దేశాలను ట్రంప్ ఎంత హీనంగా చూస్తారో కూడా తేటతెల్లమైంది. కెనడాతో తమకు పని లేదని, వారికే తమ అవసరం ఉందంటూ, వారు 95 శాతం వ్యాపారం తమతోనే చేస్తారన్న ట్రంప్ మాటలలో నియంతృత్వ ధోరణి కనబడుతోంది. ఒప్పందం అనేది ఉభయతారకంగా ఉండాలే తప్ప చర్చల్లో పాల్గొన్న ఎదుటి దేశం తమకు లోబడి ఉండాలన్న అమెరికా వైఖరి ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. అమెరికా ఫస్ట్ పేరిట ప్రపంచ దేశాలను బెదిరించడం కంటే, తమ దేశ ప్రయోజనాలను ప్రపంచ ప్రయోజనాలతో సమన్వయం చేసుకోవడం తమకూ లాభదాయకమనే వాస్తవాన్ని ట్రంప్ ఇకనైనా గుర్తించాలి.

# జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని'


## కుప్పం, చిత్తూరు ఫలితాలతో పక్కాగా కార్యాచరణ

## ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం

## వైద్యారోగ్యం, సంజీవని ప్రాజెక్టులపై సమీక్షలో ముఖ్యమంత్రి

**అమరావతి,**

వైద్యారోగ్య సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు చేపట్టిన 'సంజీవని ప్రాజెక్టు'ను జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో సంజీవని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అమలైతే వైద్య సేవల్లో అనూహ్య మార్పులు సాధించవచ్చన్నారు. వైద్య సేవల్లో ఏపీని ఇతర రాష్ట్రాలు అనుసరించేలా 'సంజీవని ప్రాజెక్టును విజయవంతం చేయాలని సీఎం సూచించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం 'సంజీవని ప్రాజెక్ట్'పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే సంజీవని ప్రాజెక్ట్ అమలుతో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, వీటిని రాష్ట్రమంతటా అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబం విద్యకు, వైద్యానికే అత్యధికంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని... ఈ వ్యయాన్ని తగ్గించేలా చూసేందుకు సంజీవని వంటి కార్యక్రమాలను తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సంజీవని ప్రాజెక్టులో అధికారిక భాగస్వామిగా ఉన్న టాటా ఎండీ సంస్థ వైద్యారోగ్య రంగంలో సరికొత్త ఆవిష్కరణలకు కృషి చేయాలని నిర్దేశించారు. సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బేస్‌లైన్ అధ్యయనం,



డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటు, శిక్షణ, సర్టిఫికేషన్, జాతీయ, రాష్ట్ర పోర్టల్స్‌తో ఇంటిగ్రేషన్ వంటి చర్యలు 90 రోజుల ప్రణాళికలో ఉన్నాయని వెల్లడించారు. 28 జిల్లాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు.

సమీక్షలో సీఎం మాట్లాడుతూ...'ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్‌గా వైద్యసేవలు అందించాలి. వైద్య సేవలు అందించడంతో పాటు ఆహారపు అలవాట్లు, ఆలోచనా విధానం మారేలా చూడాలి. హోమియోపతి, ఆయుర్వేద, యోగా, ప్రాణాయామం, ఇంకా అత్యాధునిక వైద్య విజ్ఞానాన్ని వినియోగించుకోవాలి. ఏఐ డాక్టర్ కూడా విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావాలి. డేటాను భద్రపరచడం, గోప్యంగా ఉంచడంతో పాటు... డ్యాష్ బోర్డు సిద్ధం చేయాలి. ఆస్పత్రుల్లో శానిటేషన్ సహా వివిధ ఔట్ సోర్సింగ్ సేవల విషయంలో దృష్టి పెట్టాలి. సమర్థవంతంగా వైద్య సేవలు అందించని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్లను తొలిగించేలా ఒక విధానం తీసుకురావాలి. విశ్వాసం పెంచేలా వైద్య సేవలు ఉండాలి. ప్రజల మొబైళ్లకు నేరుగా హెల్త్ అప్డేట్స్ పంపించేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి.' అని చెప్పారు.

కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో సంజీవని కార్యక్రమం అమలుతో వచ్చిన ఫలితాలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రాజెక్టు అమలుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్టు అధికారులు వివరించారు. చిత్తూరులో నమోదైన ఫలితాల ప్రకారం... హైపర్‌టెన్షన్ కేసుల్లో 56 శాతం కేసులు నియంత్రణలోకి వచ్చినట్టు తేలిందన్నారు. డయాబెటిస్ కేసుల్లో 16 శాతం కేసుల తీవ్రత తగ్గిందన్నారు. అలాగే, ప్రైమరీ హెల్త్‌కేర్ సేవల వినియోగంలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైనట్టు వెల్లడించారు. సంజీవని సేవలపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన సర్వేలో 91 శాతం మంది సంజీవని సేవల అనంతరం తమ ఆరోగ్యంపై అవగాహన పెరిగిందని చెప్పారు. స్క్రీనింగ్ నుంచి చికిత్స, ఫాలోఅప్ వరకు ఏఐ ఆధారిత ఆరోగ్య వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. సమీక్షలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, టాటా ఎండీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్ల ముందే నా భార్య చనిపోయింది

## డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం అంటూ ప్రయాణికుల రోదన

**సూర్యాపేట**

తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదం గురించి బస్సులో ప్రయాణిస్తూ.. తృటిలో ప్రాణాలతో బయటపడ్డ ప్రయాణికుడు చెప్పిన మాటలు వింటే కన్నీళ్లు రాక మానవు. హైదరాబాద్ నుండి ఏలూరు వెళ్తుండగా కోదాడ మండలం దుర్గాపురం స్టేజి వద్ద ఈ ప్రమాదం జరిగింది. టీ బ్రేక్ తీసుకున్న అనంతరం బస్సు తిరిగి ప్రారంభమైన గంటలోపే ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు బస్సులో ప్రయాణిస్తున్న ఓ క్షతగాత్రుడు చెప్పాడు. వెనుక సీట్లో తన భార్య కూర్చుందని, ప్రమాదంలో ఆమె మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే ముందు సీట్లలో కూర్చున్న ప్రయాణికులు కూడా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారన్నారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని క్షతగాత్రుడు ఆరోపిస్తున్నాడు. ప్రమాదం జరిగిన వెంటనే పెద్దపెద్ద ఇనుప రాడ్లు బస్సులోని ప్రయాణికులపై పడటంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయని, ఆ గాయాల కారణంగానే కొంతమంది ప్రాణాలు కోల్పోయారని చెప్పాడు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ఆరుగురి ప్రాణాలను బలితీసుకుందని ప్రయాణికులు చెబుతున్నారు. అప్పటికే ప్రమాదానికి గురై రోడ్డుపై ఆగిపోయిన లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన తర్వాత లారీ రోడ్డుపైనే ఆగిపోవడం, ఆ లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ గుర్తించకపోవడం వల్లే ప్రాణనష్టం జరిగిందన్నా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ప్రమాదంలో ఆరుగురు ఆసుపత్రికి చేరుకునేలోపే మృతి చెందారని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. మరో 14 మంది తీవ్ర గాయాలతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన 14 మందిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రమాదం అనంతరం ఆసుపత్రికి వచ్చిన క్షతగాత్రులకు తల, ఛాతి, కడుపు భాగాల్లో తీవ్ర గాయాలైనట్లు చెబుతున్నారు. బలమైన ఇనుప రాడ్లపై పడటం వల్లే పలువురికి తీవ్ర గాయాలయ్యాయన్నారు.

# రాఖీ పండుగ సందర్భంగా పోలీసులకు రాఖీలు కట్టిన విద్యార్థినిలు

## – క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి సిఐ మన్మథ కుమార్

**చౌటుప్పల్ ఆగస్టు 27 (న్యూస్ వార్ )**



రాఖీ పండుగ సందర్భంగా చౌటుప్పల్‌లోని పలు విద్యాసంస్థల విద్యార్థినిలు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసు అధికారులు, సిబ్బందికి రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జి. మన్మథ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అలాగే కే. యాదగిరి, అజయ్ భార్గవ్, ఎస్ఐలు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందికి రాఖీలు కట్టారు. పోలీసులు సమాజ రక్షణ కోసం అందిస్తున్న సేవలను అభినందిస్తూ విద్యార్థులు తమ ఆప్యాయతను చాటుకున్నారు. పోలీసు అధికారులు విద్యార్థులకు రాఖీ పండుగ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సిఐ మన్మథ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం పోలీసు శాఖ మరియు విద్యార్థుల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేసే విధంగా సాగింది.






# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీల పట్టివేత

**చౌటుప్పల్ ఆగస్టు 27 (న్యూస్ వార్)**

మల్కాపురం గ్రామ పరిధిలో ఈరోజు వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పట్టుకోవడం జరిగిందని చౌటుప్పల్ సి ఐ మన్మథ కుమార్ తెలిపారు. లారీల గురించి సమాచారం తెలియజేస్తూ 1) ఏపీ 39 డబ్ల్యూసి 6179, ఇసుక 69.77 టన్నుల, డ్రైవర్ ఎస్ కె బాబావలి, 2) ఏపీ 37 యూజీ 3889, ఇసుక 71.49 టన్నులు, డ్రైవర్ జానీ భాష,లు ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్ కు అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డారని, ఇట్టి విషయమై కే.రాఘవరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, మైన్స్ అండ్ జియాలజీ యాదాద్రి భువనగిరి గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలియజేశారు.

# ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పలువురు సీఐలకు స్థాన చలనం

**నిజామాబాద్ ఆగస్టు 27 (న్యూస్ వార్ )**




మల్టీజోన్–1 పరిధిలోని పలువురు సీఐలను బదిలీ చేస్తూ పోలీస్ శాఖ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తర్వుల ప్రకారం నిజామాబాద్ కమిషనరేట్ లోని పీసీఆర్ విభాగంలో పనిచేస్తున్న సంద్ర వీరయ్యను కామారెడ్డి జిల్లా సదాశివనగర్ సీఐగా, బండి సంతోష్ కుమార్ ను కామారెడ్డి సీసీఎస్ విభాగానికి బదిలీ చేశారు. కామారెడ్డి సీసీఎస్ విభాగంలో పనిచేస్తున్న సీఐ రామన్ నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్లో పీసీఆర్ విభాగానికి బదిలీ అయ్యారు.

# రాజంపేట ఎస్ఐగా భువనేశ్వర్ బాధ్యతలు స్వీకరణ

**కామారెడ్డి ఆగస్టు 27 న్యూస్ వార్)**



రాజంపేట ఎస్ఐగా భువనేశ్వర్గారు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికిన సందర్భంలో స్ఐ మాట్లాడుతూ రాజంపేట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమాలు, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి తెలియజేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.

# గంప గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లోకి వలసలు

**కామారెడ్డి ఆగస్టు 27 (న్యూస్ వార్)**

మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ గుంటికాడి ప్రవీణ్, కురుమ సంఘం అధ్యక్షుడు భాస్కరి మల్లేష్ తోపాటు 35 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో గంప గోవర్ధన్ నాయకత్వంలో పనిచేస్తామని వారు తెలిపారు.



న్యూస్ వార్
వార్తా పత్రిక

# చండూర్ మార్కెట్లో దొంగతనానికి పాల్పడ్డ నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

### ఉత్కంఠ రేపిన సోషల్ మీడియా కథనాలకు తెరదించిన పోలీసులు

### - 11మంది నిందితుల అరెస్ట్.. రూ.9.80 లక్షల నగదు, 11 సెల్ ఫోన్లు, ఒక బొలెరో (టీఎస్ 07 యుకె4505) వాహనం స్వాధీనం

### - త్వరితగతిన కేసును ఛేదించినందుకు నల్గొండ ఎస్పీ నుండి అభినందలు అందుకున్న పోలీస్ సిబ్బంది







**చండూర్ ఆగస్టు 27 (న్యూస్ వార్ )**

చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కెట్ యార్డులో జరిగిన ఐకెపి వద్ల దొంగతనానికి పాల్పడిన ముఠాను, వీరిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఈ దోపిడీదారుల నుంచి రికవరీ చేసిన 9.80 లక్షల నగదు, 11 సెల్ ఫోన్ లను, టీఎస్ 07యుకె4505 బోలోరే వాహనాన్ని విలేకరుల ముందు ప్రదర్శించారు. గత నెల రోజుల నుండి మీడియాలో, సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న ఈ ఉదంతానికి పోలీసులు నేరస్తుల అరెస్టుతో తెరదించారు. కేసు పుర్వాపరాలకు వెళితే మహావీర్ పర్బాయిల్డ్ యాజమాన్యం ఐకెపి ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చిన ధాన్యాన్ని చండూరు వ్యవసాయ మార్కెట్ గోదాంలో నిలువ చేశారు. నిలువచేసిన ధాన్యం దోపిడీకి గురైనట్టు అనుమానించిన మిల్లు యజమాని తేలుకుంట్ల శ్రీనివాస్ గోదాం పరిశీలించగా సుమారు 7 లక్షల రూపాయల విలువ గల 600 నుంచి 700 బస్తాల వరకు ధాన్యం మాయమైనట్లు గుర్తించటంతో గోదాంలో దొంగతనం జరిగిందని మిల్లు యజమాని 22/8/26న చండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దినిపై పోలీసులు చేపట్టిన విచారణ క్రమంలో ఈ మార్కెట్ యార్డ్ లో ట్రేడ్ లైసెన్స్ హోల్డర్ గా ఉన్న నాగిళ్ల ఆంజనేయులు ( ఏ 1 నిందితుడు )గోదాం తాళానికి నకిలీ తాళం చెవిని తయారు చేయించి ఈ కేసులో ఏ2, ఏ3 నిందితులైన బొమ్మోజు ప్రకాష్, మేతరి నగేష్ ల సహాయంతో గోదాంలోని వడ్లను దొంగిలించి టీఎస్07యుకె 4505 నెంబర్ గల బొలెరో వాహనంలో సూర్యాపేట మార్కెట్ కు తరలించి విక్రయిస్తుండేవాడని, ఈ క్రమంలో గత నెల 18వ తేదీన కూడ ఈ వక్తులు దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో దీనిని గమనించిన వ్యక్తులు ఈ కేసులో ఏ 4 నుండి ఏ 11 వరకు నిందితులుగా పేర్కొన బడిన వారు. దొంగతనానికి పాల్పడుతున్న ప్రకాష్ ను మేతరి నేగేష్ ను బెదిరించి ఏ వన్ నిందితునిగా పేర్కొనబడ్డ నాగిళ్ల ఆంజనేయులు నుండి 5 లక్షల రూపాయలు వసూలు చేశారు. ఈ కేసులో నిందితుడైన ఏ 4 దోటి వెంకన్న ద్వారా సమాచారం అందుకున్న ఏ12 గా పేర్కొన్న నల్ల స్వామి సంఘటన స్థలానికి వెళ్లి వీరు బెదిరిస్తుండగా ఫోటోలు, వీడియోలు తీయడం జరిగిందని ఈ కేసులో ఏ1 నుండి ఏ 11 వరకు పేర్కొన్న నిందితులందరినీ అరెస్టు చేసామని, ఏ 12 మాత్రం పరారీలో ఉన్నట్లు పేర్కొంటూ, రికవరీ చేసిన డబ్బులు వస్తువులతో పాటు నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తున్నట్లు. సిఐ రాము విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కేసులో నిందితుల వరుసగా ఏ1 నాగిల్ల ఆంజనేయులు, ఏ2 బొమ్మోజు ప్రకాష్, ఏ3 మేతరి నాగేష్, ఏ4 దోటి వెంకన్న, ఏ5 వేముల పవన్, ఏ6 దోటి శివ, ఏ7 భీమనపల్లి గణేష్, ఏ8 దోటి నరేష్, ఏ9 గండూరి మల్లేష్, ఏ10బెత వెంకన్న, ఏ 11గోల్కొండ శేఖర్, ఏ12 నల్ల స్వామి గా పేర్కొంటూ చండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల్లో ఈ నిందితుల ప్రమేయం ఉన్నట్లు కొందరిపై గతంలోనే కేసులు నమోదైనట్లు తెలిపారు. ఘా-3 నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదై ఉండగా,ఘా-5,ఘా-9,ఘా-7,ఘా-8 నిందితులపై కూడా వివిధ కేసులు నమోదైనట్లు వెల్లడించారు. ఈ కేసును నల్గొండ డి.ఎస్.పి కె శివరామిరెడ్డి పర్యవేక్షణలో చండూరు సిఐటి రాము ఆధ్వర్యంలో త్వరితగతిన ఛేదించిన ఎస్సై జె శివకుమార్ మరియు వారి సిబ్బంది ఇ శివరాం వి రమేష్ ఏ నరేందర్ బి రాజు కే కృష్ణ కౌశిక్ లను నల్గొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ ప్రత్యేకంగా అభినందించినట్లు వారు తెలియజేశారు ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై శివ కుమార్ తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డ్ మెంబర్ల ఫోరం మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా బొమ్మరబోయిన కవితా

**చండూరు ఆగస్టు 27 (న్యూస్ వార్)**



వార్డ్ మెంబర్ల ఫోరం మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా కస్తాల గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు బొమ్మరబోయిన కవిత సైదులు ఎంపికయ్యారు. వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మునుగోడు నియోజకవర్గం వార్డు మెంబర్ల ఫోరం ఇన్చార్జిగా కవితను నియమిస్తూ నియామక పత్రాన్ని ఆమెకు అందచేశారు. ఈ సందర్భంగా కవిత తన ఎన్నిక పట్ల స్పందిస్తూ నియోజకవర్గంలోని వార్డు సభ్యులందరికీ అందుబాటులో ఉంటూ వారి వార్డులలో అభివృద్ధి పనులకు కావలసిన సలహాలు సూచనలు అందిస్తూ పంచాయతీ నిధులలో వార్డుల అభివృద్ధికి ఇవ్వవలసిన ప్రియార్టీని, నిధులను సాధించుకునేందుకై నియోజకవర్గంలోని వార్డు సభ్యులందరితో కలిసి పని చేస్తానని ప్రతినిత్యం గ్రామాభివృద్ధికి పాటుపడుతానని తెలియజేశారు అదేవిధంగా తన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ఇన్చార్జిగా అవకాశం కల్పించిన ఫోరం రాష్ట్ర అధ్యక్షులకు, తన ఎన్నికకు సహకరించిన వార్డు సభ్యులకు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బంగారుగడ్డ ఏరియా మహిళా ఫెడరేషన్ కమిటీ ఎన్నిక



**చౌటుప్పల్ ఆగస్టు 27 (న్యూస్ వార్)**

పురపాలికలోని బంగారు గడ్డ ఏరియా మహిళా సంఘాల ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించి. నూతన కమిటీని ఎందుకున్నారు. అధ్యక్షురాలిగా పందిరి పారిజాత, ఉపాధ్యక్షురాలుగా రఫీ యా సుల్తానా, కార్యదర్శిగా బి. గాయత్రి, సహాయ కార్యదర్శిగా ఏ. ప్రసన్న, కోశాధికారిగా బి విజయలక్ష్మి ఎన్నికయ్యారు. రిసోర్స్ పర్సన్ ( ఆర్ పి )గా ఉడుగు రాజేశ్వరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి మెప్మా జిల్లా మేనేజర్ రమేష్, సూపరింటెంట్ సత్యనారాయణ, పురపాలిక మెప్మా ఇన్చార్జి అంజయ్య హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన ఆర్పి రాజేశ్వరికి ఎన్నిక పత్రాన్ని వారు అందజేశారు.

## మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించి కార్యాలయం ముందు బైఠాయించిన కౌన్సిలర్లు

**చౌటుప్పల్ ఆగస్ట్ 27 (న్యూస్ వార్)**



మున్సిపల్ కార్యాలయంలో గురువారం జరగిన కౌన్సిల్ సమావేశం అఖిలపక్ష కౌన్సిలర్ల నిరసనతో వేడెక్కింది. కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలకు నిరసనగా కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించి నేరుగా కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలనలో పారదర్శకత కరువైందని, మినిట్ బుక్, ఎంబి రికార్డులు, కౌన్సిల్ తీర్మానాలను అడిగినా చూపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఫీసు మరమ్మతుల పేరుతో రూ.40 లక్షలు స్వాహా చేశారన్న విమర్శలు వస్తున్నాయని, దీనిపై పూర్తి వివరాలు కోరినా అధికారులు పెడచెవన పెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలపై నల్లా పన్ను భారం తగదని పదేళ్లుగా అమలులో లేని ఇంటి నల్లా పన్నును ఇప్పుడు కొత్తగా వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నారని బీఆర్ఎస్, బీజేపీ ఫ్లోర్ లీడర్లు కొయ్యడ శేఖర్ గౌడ్, బుడ్డ సురేష్ మండిపడ్డారు. తక్షణమే ఈ పన్ను వసూళ్లను నిలిపివేయాలని, దీనిపై కౌన్సిల్లో ప్రత్యేక తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, గడ్డం ఇందిరా రాజరత్నం, పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య పాల్గొన్నారు.

## వైభవంగా మద్దెలమ్మబోనాల మహోత్సవం

**చౌటుప్పల ఆగస్టు 27 (న్యూస్ వార్ )**

మణికంఠ నగర్ లో ప్రతిష్టించిన శ్రీ శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారి పదవ వార్షిక బోనాల మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం నుండి మహిళలు బోనాలతో బొడ్రాయి, రామాలయం పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. మద్దెలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం చౌటుప్పల కర్చీరు వద్ద శ్రీ శ్రీ మద్దెలమ్మ మాత నాట్య కళామండలి వారి సౌజన్యంతో సారంగధర యక్షగానం ప్రదర్శన నిర్వహించనుఈన్నారు. కార్యక్రమానికి దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, బడుగు లక్ష్మయ్య, బడుగు జయప్రకాష్, గోశిక అంజయ్య, వనం రాజు, చిక్క నరహరి, గోశిక పాండు, శాంతి శ్రీ, కోడి వనిత, బడుగు పావని, గడ్డం పద్మశ్రీ, గోశిక సత్యనారాయణ మొదలైన వారు పాల్గొన్నారు



# ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చే అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి

**హయత్ నగర్ ఆగస్టు 27 (న్యూస్ వార్ )**

ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాదుకు అక్రమంగా ఇసుక రవాణాచేస్తున్నా లారీలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని పెద్ద అంబర్పేట్ ఇసుక లారీ ల అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ ఆరోపించారు తాము ఒక్కో లారీకి 15,000 రూపాయల దాకా సీనరీ చెల్లించి లారీలను నడిపిస్తున్నామని ఈ అక్రమ లారీల వల్ల ఎంతగానో నష్టం నష్టపోతున్నామని ఇసుక రాంపుల్లో కూడా కాంట్రాక్టర్ల దోపిడీ పెరిగిపోయిందని ఆయన అన్నారు. ఆటోనగర్ ఇసుక లారీల అసోసియేషన్ అధ్యక్షుడు సూర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా అరికట్టాల్సిన ప్రభుత్వ అధికారులు చేతులు ముడుచుకొని కూర్చోవడంతో ఈరోజు మేము చౌటుప్పల్ శివారులో ఆంధ్ర నుండి వస్తున్న జీరో పర్మిట్ రెండు ఓవర్లోడ్ ఇసుక లారీలను పట్టుకొని చౌటుప్పల్ సీఐకి అప్పగించామని తెలియజేస్తూ. మిర్యాలగూడ--నల్లగొండ--చౌటుప్పల్ మీదుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని పలుమార్లు అధికారులకు విన్నవించిన వారి నుంచి ఎలాంటి స్పందన లేదని తెలియజేస్తూ సరిహద్దు జిల్లాల్లో విజిలెన్స్ ఎంఫోర్మెంట్ ఏర్పాటు చేస్తామని చెప్తున్నారు తప్ప ఆచరణలో పెట్టడం లేదని అన్నారు టిజిఎంసి అధికారులు నిర్లక్ష్యాన్ని వదిలి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని, మామూళ్ల ఆరోపణల పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్.ఓవర్ లోడ్ లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలి ,రాష్ట్ర సరిహద్దుల్లో ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు








# పంతంగిలో సమగ్ర ఓటర్ సర్వే పై గ్రామసభ

**చౌటుప్పల ఆగస్టు 27 (న్యూస్ వార్)**

పంతంగి గ్రామంలో ఫైనల్ ఓటర్ లిస్ట్ లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఓటర్ల లిస్టు చదివి వినిపించడం జరిగింది. ఇంకా మ్యాపింగ్ కానీ ఓటర్ లిస్టును తీసుకొని బిఎల్ఓ లు వారికి నోటీసు అందజేస్తారని, నోటీసులు ఇచ్చిన వారు ఏవైనా రెండు ప్రూఫ్స్ ఇచ్చి తమ ఓటును నిర్ధారించుకోవాలని గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్ తెలిపారు ఈ గ్రామసభలో చౌటుప్పల్ ఎమ్మార్వో వీరా బాయ్ గ్రామ ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు గ్రామస్తులు బిఎల్వోలు పాల్గొన్నారు




# కళ్యాణి పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ

**కామారెడ్డి ఆగస్టు 27 (న్యూస్ వార్)**

ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎల్. రాజులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చూడ నవ్య, ఉపసర్పంచ్ దేవసాయిలు, ఏపీఎం రామ్ నారాయణగౌడ్, సీసీ గోపాల్, వీఓఏ శివచరణ్, వార్డు సభ్యులు, హెచ్ఎం సంగ్య నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,